# మానవత్వం

'బాబూ!' అని నౌకరు భయంభయంగా డాక్టరు సుబ్బారావును పిల్చాడు. ఏదో ఆలోచిస్తున్న సుబ్బారావు మెల్లిగా తలపైకెత్తి 'ఊఁ...ఏం?' అని హుంకరించినట్లుగా అన్నాడు.

ఈ హుంకరించటాలు నౌకరు సుబ్బన్నకేమీ క్రొత్తకాదు. అందుకనే అతడు ధైర్యంగా 'తమర్ని కలుసుకోటానికి...ఎవరో...! అని తటపటాయించి 'బికారివలెనే ఉన్నాడు!' అని చెప్పేశాడు.

'ఎందుకు??' అని డాక్టరు సుబ్బారావన్నాడు,

'నాకు తెలియదండి!!' అని అమాయికంగా, అణుకువతో అన్నాడు నౌకరు.

'ఊఁ...నీకు తెలియకపోతే ఎవరికి తెలుస్తుందోయ్? వాడు మొదలు నీ దగ్గరికి రాకపోతేనూ? ... పోయి వాడెవడో...సంగతేమిటో త్వరగా తెలుసుకొని రా!! ఊఁ...త్వరగా' అని కోపంగా అన్నాడు.

నౌకరు 'చిత్త'మంటూ తలుపు దగ్గరికి పోయేసరికి సుబ్బారావే 'ఏయ్! వాణ్ణి ఇక్కడికే పట్టుకురా!!' అని ఆజ్ఞాపించాడు.

నిజంగా సుబ్బారావంటే తెలియని మనిషి, మరియు అతణ్ణి మించిన డాక్టర్లు ఆ ఊళ్ళో గాని, పరిసర ప్రాంతాల్లో గాని లేవనే చెప్పాలి!! అతని వైద్యం మీద ప్రజల కొకవిధమైన నమ్మకం. అతని చేతివైద్యం పొందితే ఇక తమను ఏ జబ్బూ ఆక్రమించ దనుకొంటారు. అతని ముఖంలో ఏదో జ్యోతి వుందనీ, అందుచేతనే అతని చేతులు అమృతం అంటివనీ వాటిని తాకితే చాలు! ఇక తమ జ్వరం తగ్గిపోతుందనే ఎవరైనా వస్తారు అతని ఇంటికి. కాని సుబ్బారావు మాత్రం వీటన్నింటికీ వ్యతిరేకం.

ప్రాణానికన్న డబ్బుకు విలువ ఇచ్చే మనస్తత్వం అతనిది.

ప్రొద్దుటినించీ డిస్పెన్సరీలో కూర్చుండి డబ్బుతో వచ్చిన రోగులకు శ్రద్ధగా చూడ్డం, వచ్చిన డబ్బు నోట్లను చూస్తూ అసంతృప్తిగా డ్రాయర్లో పెట్టడం ఇదీ అతని అలవాటు. ఎవరైనా బీదరోగి వస్తే వారిక నీరసంగా వచ్చిన దారిన వెళ్ళడమే! డబ్బు తీసుకొచ్చావా? తీసుకొస్తే ఉండు? లేకుంటే వెళ్ళు!!' అన్నట్లుంటాయట! సుబ్బారావు కండ్లు, అని ఆ వూళ్లో ప్రజలు చెప్పుకొంటారు.

నిజంగా నేడు డబ్బు మానవుని మెదడును తిరగవేస్తుంది! డబ్బంటే చాలు! మనుష్యుడు దానిచుట్టు తిరుగుతాడు. డబ్బేలాంటి పనైనా మనతో చేయిస్తుంది ఎవరో అన్నట్లు 'భూమి తనచుట్టు తాను తిరుగుతూ ధనవంతుడి చుట్టూ తిరుగుతుందట.' నిజంగా నేటిప్రపంచం అంతా ఇంతే!



*

శుభోదయావారి 'వారసత్వం'లో

రేలంగి - అల్లు రామలింగయ్య,

డా॥ శివరామకృష్ణయ్య,

సురభి బాలసర్వతి.

*

'బాబూ!' అని మళ్ళీ నౌకరు పిలవడంతో తల పైకెత్తాడు డాక్టరు సుబ్బారావ్. అతనికి ఎదురుగా మురికిబట్టలతో ఒక మానవాకారం కనబడింది. ఆ ఆకారం ముఖంలో జీవం, కళ ఉన్నట్లులేదు. తైల సంస్కారం లేని జుట్టు...ఇదంతా అతనికి భయంగా కనబడ్డాడు. ఏదో ఒక అనిర్వచనీయమైన దుర్వాసన ఆ బట్టలనుండి కొడుతూన్నది.

సుబ్బారావుకు అసహ్యం వేసింది.

'ఎవరు నువ్వు?...ఏం కావాలి??' అని రుమాలుతో ముక్కు మూసుకుంటూ కర్కశంగా అన్నాడు.

'బాబూ! నేనొక కూలివాణ్ణి. కూలివాని కొడుకుని మా తండ్రికి చాలా జెరంవచ్చి ఒకటే తీరూ పదిహేను దినాలనుండి మంచంలోంచి లేవడం లేదు!! అదేదో తమరు గమనించాలి బాబూ!...నా జీవితాంతం వరకు మీకు ఋణపడి వుంటాను!' అన్నాడు నీరసంగా,

'ఏయ్! నేనేం గవర్నమెంటు డాక్టర్నికాను!! పిలవగానే రావటానికి! ఏది ఏమైనా మీలాంటి వాళ్ళు నాకు ఫీజు ఇవ్వలేరు!! సరికదా కాళ్ళమీద పడతారు! అంతే మీరేమీ చేయలేరు. అందుకని నీవువెళ్ళి ఇంకో డాక్టర్ని చూసుకోవచ్చు...ఊఁ...వెళ్ళవచ్చు!' అని కర్కశంగా అన్నాడు.

'అలా అనకండి బాబూ!!...ఇప్పటికి ఏందరో డాక్టర్లువారు వారి ముందరనే నా నిరాశాముఖాలు చూశారు. అందర్నీ అడిగి చూశానుకాని...కాని... బాబూ వారికి హృదయంలేదు!!' అని బరువైన హృదయంతో అన్నాడు.

రచన:

యస్. వి. మూర్తి

ఈ మాటలతో అతని హృదయం కొంచెం ద్రవించింది! కాని ఒకవైపునుండి 'డబ్బు' అనే శబ్దమూ, ఇంకొకవైపునుండి 'అసంతృప్తి!' అని శబ్దాలు చెవుల్లోకి వచ్చాయి. మళ్ళీ అతను ముందటి స్థితిలోకే వచ్చాడు.

'బాబూ!...కరుణించండి!!...బాబూ!!! నాకు ఆ ముసలి తండ్రి తప్ప ఇంకెవరూ లేరు...బాబూ! అతను లేకపోతే నేను అనాథుణ్ణి!! ఇక ఈ ప్రపంచంలో 'నా' అనువారుండరు! బాబూ!!...ఇక నా జీవితం ఇంకా దుర్భరమౌతుంది. మీ చేతివైద్యం మంచిదని విన్నాను బాబూ' మా తండ్రికి ప్రాణభిక్ష పెట్టి. నన్ను రక్షించండి...ఇక నాకు మీరే భగవంతులు! మిమ్మల్నే నమ్ముకున్నాను. రక్షించండి' అని ఏడుస్తూ సుబ్బారావు కాళ్ళవద్ద పడిపోయాడు.

సుబ్బారావు హృదయం ద్రవించింది. ఇక సహించలేకపోయాడు.

'సరే! నువ్వింతగా బ్రతిమాలుతున్నావు,...కనుక... మీ నాయదకి జబ్బు చూస్తాను. కాని నేను, నా ఫీజు ఇరవైఅయిదురూపాయలు పుచ్చుకొంటాను. ఒకవేళ అవి నీ విచ్చుకోగలిగితే నాకు రావటానికి అభ్యంతరం లేదు...ఊఁ...చెప్పు!' అని అడిగాడు డాక్టరు.

'వస్తాను' అని మొదట అన్నమాట విని ఆ బికారి



సాధనావారి

'తోబుట్టువు'లో

చలం-జగ్గయ్య - రాజుబాబు.

ముఖం సంతోషంతో ఉబ్బొంగింది. కాని '25 రు. లు' అన్నమాట వినగానే అతని ముఖం నిరాశలో వెళ్ళాడి పోయింది.

'బాబూ! నా నెల జీతం అంతా కలిపినా అంత రాదు. కొన్నేళ్ళ క్రితమే నా తల్లి చనిపోయింది. చదువూ, గిదువూ ఏం లేకుండా పోయింది. ఇంటి పనంతా నాపైనే బడింది. నా తండ్రి బయట చాకిరీ చేయడం, వచ్చిన దాంతో గడపడం, కొన్ని దినాలు దినాలుగా ఉపవాసంగానే గడపడం ఇలా అలవాటయింది. కాని ఇప్పుడు...దరిద్రానికి తగ్గట్టు ఈరోగాలు మమ్మల్ని వేధిస్తున్నాయి. బాబూ!' అని దుఃఖంగానే అన్నాడు.

తరువాత ఆ భికారి ఎంతో జాగ్రత్తగా చిరిగిన తన దుస్తుల్లోంచి మెల్లగా వణుకుతూ, రు. 5 ల నోటును తీసి అతని కాళ్ళదగ్గర పెట్టి!

'బాబూ! నేను ఇంతకంటె ఎక్కువ ఇచ్చుకోలేను!! దయచేసి...' అంటూండగానే సుబ్బారావు ముఖంలో కోపం రాసాగింది.

'నీచుడా! మొట్టమొదట పాతికరూపాయలిస్తానన్నావు. కాని ఇప్పుడు అది చేతకాదంటూ, చరిత్రంతా చెప్పి అయిదు రు. ల చేత నన్నొప్పిస్తానన్నావుట్రా! వెధవా! ఇక వెళ్ళు' అని కోపంగా కాలిబూట్లతో అయిదు రు. ల నోటును ఆ భికారి వైపు తన్నేశాడు.

'గాడిద! నా టైమంతా పాడుచేశావు. నాకు తెలుసు నీలాంటివాళ్ళేమీ చెయ్యలేరని!! ఇక మళ్ళీ ఇక్కడకు రాకు ఫో! వెళ్ళకేం? ఈ ఐదు రు. లతో నయం చేయగలిగే డాక్టర్ల దగ్గరకే వెళ్లు!' అని మళ్లీ కోపంగా, కసిగా అన్నాడు.

ఇక ఆ భికారికి అభిమానం దెబ్బ తిన్నది. ఇంత వరకు డాక్టర్ని బ్రతిమాలాడు. కాని లాభం లేక పోయింది.

'హుం...పాతిక రూపాయలిస్తే మాత్రం మీరేమి బ్రతికిస్తారన్న నమ్మకమా? బాబూ! అంతటికీ ఆ భగవంతుడే ఉన్నాడు.'

వానిలో అణిగియున్న కోపం అంతా వెల్లుబుకింది. ఇలా అనేసి ఐదు రు. ల నోటును తీసుకొని వెనక్కి తిరక్కుండా వెళ్ళిపోయాడు.

ఈ మాట అన్నప్పుడు సుబ్బారావు మౌనంగానే ఉన్నాడు కాని అతని హృదయం మాత్రం మౌనంగా లేదు. తన హృదయం పెకిలిపోయేట్టుగానే అన్నాడు.

* * *

ఆ నాడు సుబ్బారావు కాలేజీనుండి ఇంటికి వచ్చే సమయంలో, ఆవరణలో కాలు పెట్టేసరికి అతనికి ఇంట్లోంచి గొల్లున ఏడ్వడం వినిపించింది. కంగారుపడి ఇంట్లోకి వెళ్ళాడు. అదిరి పోయాడు. ఇన్నాళ్లుగా జ్వరంతో బాధ పడింది తన తల్లి సరస్వతమ్మగారు. ఇలాగే కొన్ని దినాలు గడిచినవి. జ్వరం తగ్గిపోయింది. ప్రొద్దుటి వరకు హుషారుగానే ఉన్నది. ఇదేమి విపరీతం?

ఇంకేం తనతల్లిని క్రిందవేశారు. పరిస్థితి గమనించాడు సుబ్బారావు. కొద్దిసేపట్లో కళ్ళు తెరిచి అటు ఇటు చూచింది. కొంచెంసేపు నిశ్చలంగా సుబ్బారావు వైపే చూస్తూ 'నాయనా...' అని చేతులు చాచింది.

సుబ్బారావు దుఃఖంతో దగ్గరికి పోయాడు. సరస్వతమ్మ అతని తలను నిమిరి అతనివైపు నిశ్చలంగా కొద్దిసేపు చూచింతరువాత ప్రక్కకు మళ్ళి సుబ్బారావు తండ్రి దేవయ్యను 'ఏమండీ...కొంచెం...ఇలా వస్తారా?: అని అడిగింది.

దేవయ్య దగ్గరకు వచ్చాక మెల్లిగా లేపమన్నది' లేచింతరువాత ఆయన కాళ్లపై బడి ఆయన కాళ్లను చేతితో కళ్ళ కద్దుకొని, ఆయన చేతిలో చేయి వేసి 'ఏమండీ...ఇక నాకు అంతిమకాలం సమీపించింది. వారు నా కోసం ఎదురు చూస్తున్నారు. ఇక ఎలా చూసుకుంటారో? కాని నా దొక్క ప్రార్థన...అదే...నా నాయనను...ఎలాగైనా డా...క్టర్ని చేయించండి!... అదే...నా...ఆఖరు...' ఇలా అంటూనే ఆమె ఎత్తిన చెయ్యి క్రింద బడిపోయింది.

అందరూ ఒకసారిగా గొల్లుమన్నారు. ఇక సుబ్బారావుకు దుఃఖ మాగలేదు, తల్లి శవంపై ఎంతో సేపు లేవమన్నా లేవకండా బిగ్గరగా ఏడ్చాడు. ఆనాడే క్రియలు చేశారు.

కొన్ని దినాల తరువాత తన తల్లి కోరికపై, తన ఇష్టంపై, తండ్రి సంతోషంపై సుబ్బారావుకు మెడికల్లో సీటు దొరికింది.

ఎట్టి అభ్యంతరం లేకుండానే కొన్నేండ్లకు డాక్టరి

పాసయ్యాడు. కాని ఎక్కడా డాక్టరు కోసం ఖాళీలు లేకపోవటంతో ఈ వూళ్లో వచ్చి ప్రైవేటుగా ప్రాక్టీసు పెట్టాడు. మొట్టమొదట ఏమీ గిరాకీ లేదు. తరువాత తన ప్రతిభ తెలిసినప్పటి నుండీ వేలకువేలు రాసాగాయి ఆనాడు అతను తృప్తిగా గాలి పీల్చాడు. ఎలాగైతేనేం తను తనపై ఆధారపడగల్గాడు. అంతే చాలు!

ఒకనాడు హఠాత్తుగా తన తండ్రి కనబడ్డం లేదని ఒకవార్త వచ్చింది. కాని సుబ్బారావేమీ చలించలేదు. అతని హృదయమేమీ కదలలేదు, 'తన తండ్రి ఏమైతే ఏం? కావలిసింది తనకు లభించింది. ఏది ఉంటేఏం? ఏది లేకుంటే ఏం?' ఇలా అనుకొన్నాడు.

ఆనాటినుండి అతను పూర్తిగా మారాడు. దయ, దాక్షిణ్యం అనేది పేరుకు కూడ లేక పోయింది. 'ఆశ' అన్న పదం హృదయంలో ముద్రవేసినట్లు అచ్చుపడి పోయింది.

* * *

ఇంకో అరగంటలో హాస్పిటలు మూసి వేస్తారు. డాక్టరు సుబ్బారావు వచ్చిన కరెన్సీ నోట్లను మరోసారి లెక్కపెట్టి అసంతృప్తి హృదయంతో, జాగ్రత్తగా సూటుకేసులో పెట్టి మూసివేశాడు. మూత సరిగ్గా ఉందో లేదో మరోసారి చూశాడు.

'బాబూ!' అన్న శబ్దం విని అటువైపు చూశాడు. మళ్ళీ అదే బికారివాడు తనకు నమస్కరిస్తూ పిలిచాడు.

'ఏం మళ్ళీ వచ్చావేం??' అని సుబ్బారావు అన్నాడు.

'......నిశ్శబ్ధంగానే' ఉన్నాడు.

'హుం...నీవు పాతిక రూపాయలిస్తే నేను మీ నాన్నని రక్షిస్తానని నమ్మకమా!? అన్నిటికీ నీ కొరకు ఆ భగవంతుడే ఉన్నాడు కదా!...మళ్ళీ నా దగ్గరికి ఏ ముఖం పెట్టుకొని వచ్చావ్!' కోపంగా అన్నాడు.

'బాబూ! ... అంతగా కోపపడకండి ... బాబూ! క్షమించండి! ఏదో తెలీని ఆవేశంలో అనేశాను' ఆవేశపడకండి! క్షమించండి! కాని నేడు మా నాయన చావు బ్రతుకుల్లో వున్నాడు! మీరు ఎలాగైనా వచ్చి బ్రతికించాలి! మీ ఫీసు ఎలాగైనా చెల్లిస్తాను, చెల్లిస్తాను బాబూ! నా మాటల మీద మీకేమీ నమ్మకమే లేదా? రండి బాబూ! బ్రతికించండి!!' అని ఏదో గబగబా అనేసి డాక్టరువైపు చూడ్డం మొదలు పెట్టాడు.

సుబ్బారావు కొంతసేపు ఏదో ఆలోచించి 'సరే పద! నువ్వింతగా మళ్ళీ ఫీజు ఇచ్చుకుంటావని బ్రతిమాలుతున్నావు గనక!' అని అనేశాడు.

బికారివాని కండ్లు కృతజ్ఞతా పూర్వకంగా, ఆనందంగా మెరిశాయి. వాడికి ఏ విధంగా కృతజ్ఞతలు చెప్పుకోవాలో తెలియడం లేదు. 'ఇక తన తండ్రి బ్రతుకుతాడు. తరువాత తాము ఎలాగో కష్టపడి సంపాయించి పైకి అభివృద్ధి రావచ్చు' ఇలా మనస్సులో అనుకుంటూ, ఉప్పొంగి పోతూ, సంతోషంలో రోడ్డుపై బురదలోంచికూడ నడుస్తున్నాడు

ముందు కూలివాడు నడుస్తున్నాడు. రోడ్డంతా బురదమయం. ఇరుకైన వీధి దుర్వాసనలతో నిండి యున్నది. అలవాటున్న బికారివాడు తొందరగా నడుస్తున్నాడు. డాక్టరు విసుక్కుంటూ ప్యాంటును పైకెత్తి నడుస్తున్నాడు.

వారు నడిచి ఆఖరున 'ఇక్కడే ఆగండి బాబూ! ఒక్క క్షణం! తలుపుతీస్తా!!' అని కూలి వాడు గుడిసె చూరు క్రిందకి వంగి తలుపు నెట్టాడు.

లోపలకు వెళ్ళాడు డాక్టరు. అంతా అంధకారం. క్రిందంతా బురదవలె నేల. మూలగా మిణుకు మిణుకు మంటోన్న దీపం. అదికూడా కిరసనాయిలు లేదేమో దానిలో. దాని జ్వాల క్షీణిస్తూన్నది. అక్కడే ఒక చిరుగు చాపపై చిక్కి శల్యమైన మానవాకారం పడి వున్నది. ఇతనే ఈ బికారివాడి తండ్రి కావచ్చును కున్నాడు. ఆ దీపపుస్థితి ఇతని తండ్రి స్థితి ఒకేలాగున్నది.

సుబ్బారావు దగ్గరగా వెళ్ళి రోగి ముఖం పరిశీలించసాగాడు. వెంట్రుకలు పూర్తిగా ముఖమంతా పెరిగాయి. ముఖం పూర్తిగా కనిపించడం లేదు. రోగి మెల్లగా కండ్లు తెరిచి మూల్గడం మొదలు పెట్టాడు. సుబ్బారావుకు ఏదో అనుమానం రాసాగింది. ఈయన ముఖం ఎన్నడో చూచినట్లుందే! అని. కాని త్వరగా సగం మందు, మందు కంటె ఎక్కువభాగం నీరు కలిపిన ఇంజక్షన్ ఏదో ఇచ్చాడు.

బికారివాడు ఓ అరిగిపోయిన సబ్బు, చిరిగిన బట్ట తీసుకొని వచ్చి ముందర యుంచాడు. చేతులు కడుక్కొన్నాక చిరిగిన బట్టతో తుడుచుకోవడం అసహ్యం వేసి తన కర్చీఫ్‌తోనే తుడుచుకున్నాడు.

ఉన్నట్లుండి ప్రక్కన యున్న రోగి కండ్లు తెరిచి బికారివైపు చూసి మరొకసారి డాక్టరువైపు చూసి 'అప్పా!....ఇక... నే...నెలాగైనా... బ్రతికే...వాణ్ణి ...కాను...ఎందుకు?...హుం ... అనవసరంగా ... ఆ సరస్వ...తమ్మ...కడియాలమ్మ... కొచ్చి నన్ను... నన్ను...బ్రతికిస్తా...నంటావు!...' ఇంక ఏమీ అనలేక పోయాడు.

డాక్టరు ఆ బికారి పేరు 'అప్పా' అని తెలుసుకొన్నాడు. కాని అప్పా మాత్రం, తండ్రి అంటున్న మాటలనేమాత్రం ఖాతరు చేయలేదు. గబుక్కున లోపలికెళ్లి పాతకాలపు రెండు వెండి కడియాలు తీసుకొచ్చి 'బాబూ! ఒక్క క్షణం ఆగండి! కొన్ని నిముషాల్లో వీని నమ్ముకొచ్చి మీ ఫీజును మాత్రం చెల్లించుకొంటాను!' అని వాటిని ఎత్తి చూపించాడు.

కాని సుబ్బారావుకు అనుమానం వచ్చింది. తను వీటిని కూడ ఎక్కడో చూచినట్లున్నాదే! అని అప్పా చేతిల్లోంచి వాటిని తీసుకున్నాడు. అప్పా కిదేమీ అర్థం కాలేదు. డాక్టరుకు సందేహం రాసాగింది. కాని అటు వెన్నో ఉండవచ్చనుకున్నాడు. కాని మళ్ళీ చూశాడు. ఆఁ...ఇప్పుడు అతని అనుమానం ధృడపడింది. నిజంగా ఇవి తన చనిపోయిన తల్లి సరస్వతమ్మగారివే. అటు త్రిప్పి చూశాడు. అక్కడ స్పష్టంగా తన తల్లితండ్రుల పేర్లు స్పష్టంగా వ్రాయబడి ఉన్నవి. అతనికి ఆశ్చర్యం కలుగసాగింది. ఇవి ఇక్కడికెలా రాగలిగాయబ్బా!! అని. ఏమో! దొంగతనంగా రావచ్చు!! తరువాత ఆ కడియాలను అప్పా కిచ్చేశాడు. అప్పా వాటిని తీసుకొని వెళ్ళాడు.

అలా అనుకుంటుండగానే రోగి 'ఎవరివి నాయనా! ...నిన్ను...చూస్తుంటే నా...కుమారుడు ... జ్ఞాపకం ... వస్తాడు. ఏమో ? ... నాకు ... ఏం ... తెలియడం ... లేదు. నా ... అంతిమ ... దశలో వాణ్ణి కూడ ... చూడ ... లేక పోయాను!

రోగి పరిస్థితి క్రమంగా అధ్వాన్నం కాసాగింది. ఆఖరికి శ్వాసకూడా ఆగిపోయింది. పాపం! రోగి ప్రాణాలు అనంత విశ్వంలో కలిసి పోయినయ్.

కాని సుబ్బారావు హృదయం కదలలేదు. కాని కొంత ఆశ్చర్యం చెందాడు.

ఇంతలో అప్పావచ్చి పైసలు చేతిలోపెట్టబోయాడు. కాని సుబ్బారావు కెందుకో తీసుకో బుద్ధి వేయలేదు. అతనికి ఓ అనుమానం వుంది.

అప్పా ఇచ్చిన పైసలు తీసుకోలేక అతనివైపు ఓ మారు చూసి 'అప్పా! నువ్వు నిజం చెప్పు! ఆ చనిపోయిన ముసలి ఎవరు? నువ్వెవరు?' అని అడిగాడు.

అప్పాకు దుఃఖం వచ్చింది. కొంతసేపు బిగ్గరగా ఏడ్చాడు. కాని అప్పా ఒకసారి డాక్టరువైపు చూసి 'ఏమన్నారు! బాబూ! నేను ఒక రౌడీని. ఈ ముసలి ఈ రౌడీ తనాన్ని పోగొట్టి పదేండ్లనుండ నన్ను పోషించాడు. నేను అనాథను. నాకు 'నా' అన్న వారెవరూ లేరు. ఇప్పటివరకు రక్షించి పెంచిన తండ్రి ఈనాడు పోయాడు. ఇక నాకు దిక్కెవరూ! లేరు ... లేరు బాబూ!'

'ఇతడు నా నిజమైన తండ్రేమీ కాదు. కాని ఇతను నాకు ఒక్కొక్కసారి చెప్తూండేవాడు 'అప్పా! నేను కూడ ఒకసారి ధనవంతుడ్నే! కాని కాలం కలసి రావాలి గదా! నన్ను విధి వేరుగా చూసింది. భార్య చనిపోయింది. ఉన్న ఒక్క కొడుకు డాక్టరుగా వేరో వూళ్ళో వెళ్ళాడు. వాడిక నా పరిస్థితి అసలే పట్టించుకోలేదు. ఆదేనాడు ఇంట్లోంచి ఉన్న పది లక్షలు మాయమైనవి. అవి దొంగతనంగా పోయినవని నాకు తెలుసు! కాని ఏమీ చేయలేక పోయాను.' ఒక్కనాటి రాత్రి ఇంటిని మరొకరికి అప్పగించి ఇక్కడికి వచ్చాట్ట! అంతే కొద్ది దినాల్లో నేను అతనికి తటస్థపడ్డాను. అవన్నీ ఎందుకు చెప్పాలి బాబూ! నా రౌడీ తనాలు! ఆ నాటి నుండి నన్ను పుత్రునిగా పోషించాడు!'

'కాని అతడు చాల మంచివాడు బాబూ! ఇంత కష్టపడి నన్ను పోషించినందుకు నేను అతనికి ఏమీ బదులు చేయలేదు. కనీసం ఆఖరున అతని ప్రాణంకూడ కాపాడలేక పోయాను! పాపిష్ఠివాణ్ణి!' అంటూ తల బాదుకోవడం మొదలెట్టాడు.

డాక్టరుకు మాత్రం ఇదంతా లీలగా గోచరించింది. ఐతే తననుకున్నట్లుగా తన ముందర తన తండ్రే చనిపోయాడు. తను ఎంత హృదయ హీనుడు! ఛీ! ఆఖరకు కూడ స్వయంగా తండ్రికే వైద్యం చేయడానికి ఫీజు ఇవ్వమన్నాడు. ఛీ! ఛీ! ఇటువంటి దుష్టులు ఇంకెవరైనా ఉంటారా?

'ఐతే! అప్పా! నేను హృదయం లేని వాణ్ణి! నన్ను నీవు ఎలా శిక్షించినా అర్హుడనే. అందుకు నేను సిద్ధమే. కన్న తండ్రి కోసమే ఇంత రాయిగా ప్రవర్తించాను! క్షమించు! అప్పా! క్షమించు!' అని ఆవేశంగా అప్పా కాళ్లు పట్టుకున్నాడు.

అప్పా కిదంతా అయోమయంగా ఉంది. అతడు వెంటనే డాక్టరు గారిని లేపి 'ఏమిటి బాబూ! మా వల్ల మీకేమన్నా తప్పు జరిగిందా! బాబూ!' అని అన్నాడు.

'క్షమించు అప్పా! ఇతడే నా తండ్రి! ఆ డాక్టరే ఈ డాక్టరు! మూర్ఖుడు, లోభి! ఇక వీణ్ణి చీల్చినా లాభంలేదు. అప్పా! ఇతడే నా తండ్రి నేనే ఆయన కుమారుణ్ణి డాక్టర్ని' ఇంతే ఆవేశంగా అనగల్గాడు.

అప్పా కంతా అయోమయం.

తన 'మానవత్వం' తనకే దెబ్బ తీసింది. ఇప్పటివరకు తన రాక్షసత్వంలో ఉండి ఇప్పుడు తను 'మానవత్వం' లోకి వచ్చాడు. ఇలా అనుకుంటూ డాక్టరు అలాగే కూలబడి పోయాడు.

(10వ పేజీ తరువాయి)

వికి వస్తారు. ఏనుగు తొండంకంటే లావు ధార మహా తీవ్రంగా పడ్తూంటుంది. బస్సుమీద వెళ్ళినా కాని కొంత దూరం రాళ్ళురప్పల్లో నడక తప్పదు. అయినా తిరుమలలో ఈ జలపాతాలు మూడూ కూడా చూడ ముచ్చటయినవి. తగిన ఓపిక, అభిలాష, వ్యవధికూడా వుండడంచేత మేమంతా (యాత్రకోసం)కూడా వెళ్ళాం కాబట్టి అన్నింటిల్లోనూ స్నానాలు చేసి వచ్చాం!

ఏడు కొండలపైన ఏడు ద్వారాలు లోపలవున్న వెంకటరమణుని దర్శించడానికి వెళ్ళాం! ప్రాకారం దాటి లోపల ఆలయంలోకి వెళ్ళాక బంగారపు ధ్వజ స్థంభంవుంది. శ్రీ వేంకటేశ్వరుని ఆలయ గోపురం కూడా బంగారంతో చేయబడినదే. ప్రాతఃకాలం సూర్య కిరణాల కాంతిలో గోపురాలు ధగధగాయమానంగా మెరుస్తూ వుంటాయి. గర్భగుడికి ఇవతలగా ఒక చోట అర్చకులు మూడు పెద్ద కళాయిలు (గుండిగలు) పెట్టి యాత్రికులకు ప్రసాదాలు పెడ్తూ వుంటారు. తీర్థం గర్భాలయంలో ఇస్తారు. కలియుగ వైకుంఠంవంటి తిరుమల క్షేత్రంలో ఇహపరములనిస్తూ పిలి స్తేపలికే ప్రత్యక్షదైవమగు శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధికి వెళ్ళాం! గోవిందా! అని భక్తులు పిలుస్తోంటే "మీకు నేను సర్వదా వెన్నంటి నీడలా కాపాడు తండ్రిని నేనున్నాను సుమా! మీ మొరలు ఆలకిస్తున్నాను" అని చెయ్యెత్తి అభయమిస్తూన్నట్లు కన్పిస్తాడు స్వామి.

శ్రీ వేంకటేశ్వర స్వామి తెల్లవారు ఝామున 4 గంటలు మొదలు గం. 4 — 30 ని. వరకూ ప్రభాత గీతాలు (మేలుకొలుపులు) చదివిన తర్వాత గర్భాలయం లోకి భక్తులకు ప్రవేశమిస్తారు. ప్రాతఃకాలంలో స్వామి నిజరూప దర్శన మౌతుంది. స్వామిని చూస్తూంటే ఎంతటి వారైనా సర్వం మరిచి భక్తితో దైవంలో లీన మౌగలరు.

మధ్యాహ్నం పన్నెండు గంటలకి దర్శించడానికి వెళ్లే భక్తులందరికీ ౭, లేక, ౮, రకాల ప్రసాదాలు ఇస్తారు. మధ్యాహ్న దర్శనానికి స్వామికి అలంకారాలు, పూల మాలలు, అన్నీ వుంచుతారు. సర్వాలంకార భూషితుడైన స్వామి కలియుగంలో మన ముందు ప్రత్యక్షమై "భక్తులారా! మీకేవరము కావాలో కోరుకోండి — ఇస్తాను" అని చెబుతూన్నట్లుగా వుంటాడు.

రాత్రి మళ్ళీ ఏడు గంటలనుంచీ దర్శన మవుతుంది. రోజుకు మూడుసార్లు శ్రీ స్వామివారి ధర్మ దర్శన మిస్తారు. భక్తులకు ఒడుదుడుకులు లేకుండా, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా వుండేందుకై భక్తుల జన సంఖ్యనుబట్టి మొదటి ద్వారంనుంచి గర్భగుడివరకూ 'క్యూ' సిష్టం పెట్టారు. అందుచేతనే వచ్చినవారందరికీ కూడా తప్పకుండా స్వామి దర్శనం లభిస్తోంది. స్వామికి రాత్రి పాన్పు (పవళింపు) సేవ చేస్తారు.

శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో ధనిక - బీద, బాల - వృద్ధ, తారతమ్యంలేదు. ఏ మూల చూచినా భక్తులే; ఎటునుంచి విన్పించినా భగవన్నామమే; ఎవరినోటంట విన్నా గోవిందనామ స్మరణయే; ఏ ప్రక్కకి చూచినా వేణిం (జుత్తును) సమర్పించిన స్త్రీ పురుషులే; ఎక్కడ చూచినా నూతన వధూవరులే — సకల శోభాయమానమైన, భక్తి పరిపూర్ణమగు భూతల వైకుంఠంవంటి ఆ తిరుమలను వర్ణించడానికి వేయి తలలుగల ఆదిశేషువుకైనా సాధ్యం కాదు.

గొప్ప గొప్పవారు, జమీందార్లు శ్రీ వేంకటేశ్వర స్వామికి కళ్యాణ మహోత్సవాలు, బ్రహ్మోత్సవాలు, నైవేద్యాలు చేయిస్తూంటారు.

బ్రహ్మోత్సవ సమయంలో వజ్రకిరీటాలంకృతమైన శ్రీనివాసుని ఉత్సవ మూర్తిని చూడ్డానికి ఒళ్ళంతా కళ్లున్నా చాలవనిపిస్తుంది. వెంకటేశ్వరుని (మూల విరాట్టు) గర్భగుడి బంగారు గోపురంతో మెరిసిపోతూ వైకుంఠమే ఇక్కడ వున్నదా? అనిపిస్తుంది.

స్వామివారి డిబ్బీ దగ్గరకూడా కన్నుల పండువగా వుంటుంది, ఆపన్నులై, ఖిన్నులై కష్టాలలో వున్న వారిని కరుణిస్తానని కంకణం కట్టుకొన్న రక్షకుడు శ్రీ వేంకట రమణుడు. స్వామి పేరుతో తమ శక్త్యానుసారం సమర్పించుకొంటామని ఆపదలో ముడుపు కొంటారు భక్తులు - ఆపద తీరిన వెంటనే ఆ మ్రొక్కును చెల్లించుకోడానికి స్వామి సన్నిధికి రాలేకపోతే వడ్డీతోసహా వసూలు చేసుకొంటాడు స్వామి. అందుకే వేంకటేశ్వరునికి వడ్డీకాసుల వాడనికూడా పేరు వచ్చింది. వేళం

(తరువాయి 22వ పేజీలో)

'పాపం ఎన్నాళ్ళైందో భోజనం చేసి ఈపూటకు ఇక్కడే ఉండమ్మా భోజనం చేసి వెడుదువుగానీ' అని అందామె. ఆమె మాటలు విని నేను ఎంతో ఆశ్చర్యపోయాను; స్వార్థపూరితమైన ఈ ప్రపంచంలో ఇంకా ఇల్లాంటి మనుషులున్నారా? అని.

'నాకు భోజనం ఏమీ అక్కర్లేదు. ఏదైనా పని ఉంటే చూపండి' కష్టం చేస్తాను దానికి ప్రతిఫలంగా మీరు తినే దాంట్లో నాకూ ఇంత పెట్టండి!' అని అన్నాను.

ఈ మాటలకు ఆమె ఏమనుకుందో ఏమో, ఒకమారు సంతృప్తిగ నవ్వుకొని 'లోపలకి పద. రెండుమూడు రోజులు కడుపార తిని బాగా విశ్రాంతి తీసికో' అని అంది. అంతే! ఆమెగారి ఆ పెద్ద ఇంట్లో నాకోగది ప్రత్యేకింపబడింది. మూడురోజుల పాటు భోజనాలు వగైరా సరఫరా చేశారు.

నాలుగోరోజున భోజనం ముగించుకొని లైటుఆర్పి పక్కమీద పడుకున్నాను. కళ్ళు అల్లా మూసానో, లేదో నిద్ర ముంచుకువచ్చింది. ఆ తర్వాత కొద్దిక్షణాలకే నాకు మెలకువ వచ్చింది. కళ్ళు తెరచిచూశాను. వెలిగిపోతున్న లైటు కాంతిలో ఎవడో ఆజానుబాహుడు తన కబంధ హస్తాలతో నా బాహువులను పట్టుకున్నాడు.

'నీచుడా! వదలు. ఎవరనుకున్నావ్? ఏమిటీ ఘోరం? వదుల్తావా లేక పోలీసులకు రిపోర్టివ్వమంటావా?' అని అరిచాను. అంటూనే చేతులతో ముఖం కప్పుకుని దుఃఖించింది.

'ఏడవకమ్మా! గతించిన గతాలు బాధావహమైనవైనా, వర్తమాన భవిష్యత్తుల్లో తరచు వాటి వికృత స్వరూప ప్రతిరూపాల సందర్శనను భరింపక తప్పదు' అని అన్నాను.

'నేను పతితురాలినయ్యాను. అదో వేశ్య గృహమని తెలుసుకున్నాను. వెంటనే బయటపడాలని ప్రయత్నించాను. ఎలాగైతేనేం ఆ ఇంట్లో ఉన్న నాలాంటి మరో అభాగిని సహాయంతో బయటపడ్డాను. అంతే! ఆ తరువాత అచేతనురాలనై దిక్కులేని పక్షిలా ఇక్కడ రాలాను. పాలతో చేతులు కడిగే శ్రీమంతుని కుటుంబంలో పుట్టి పెరిగి చివరకు ఇల్లాంటి అధ్వాన్న స్థితికి దిగజారాను. ఈ నికృష్ట పరిస్థితుల్లో ఒకరిని నిందించి ప్రయోజనం లేదు. నా జీవితంలో ఇవన్నీ ఇల్లా జరిగిపోవాలని వ్రాయబడ్డాయేమో, కనుకనే నేను కాల ప్రవాహంలో ఎదురీతనీద నశక్తురాలనయ్యాను. నా అందాన్ని చూచి నీచులంతా రాబందుల్లా నన్ను చుట్టుముట్టారు. కళంకివైన నా జీవిత పతనం పరాకాష్ఠ నందుకుంది. అబ్బ! గుండెనొప్పి!' ఒక్కసారిగ అరచింది ఆమె.

ఆటూ, ఇటూ పరకాయించి పరికించాను. అదృష్టవశాత్తు ఓ టాక్సీ అగుపించింది.

'టాక్సీ, టాక్సీ!' కేకేశాను. టాక్సీ వచ్చింది. డ్రైవరును నేను కలసి ఆమెను అందులోనికి చేర్చాము.

'జనరల్ హాస్పిటల్ కు పోనివ్వు' అని అన్నాను. ఆమెను దిక్కులేని దానిగ హాస్పిటల్ లో చేర్పించి, గృహోన్ముఖుడ నయ్యాను భారంగా.

గతరాత్రి రక్తపు పోటువల్ల ఆమె ఆకస్మికంగా మరణించినట్లు తెలిసింది. ప్రపంచంలో ఆమెలాంటి అభాగినులు, పథవిహీన లెందరో ఉండవచ్చు.

ఆమె విషాదగాథ ఘోరమైనది; ఆమె అందాన్ని పీక్కుతినటానికి ప్రయత్నించి, ఆమెను చుట్టుముట్టి బాధించిన రాబందులకు వారుచేసిన పాపానికి భగవంతుడు ఏల్లాంటి శిక్ష విధిస్తాడో కానీ, ఆ అంకాన్ని కేవలం కాలమే నిర్ణయించాలి, మరి!

(సమాప్తం)

---

(19వ పేజీ తరువాయి)

నలు మూలలనుంచీ కూడా భక్త్యావేశంతో తరలివచ్చే యాత్రీకులందరూ మొక్కుకున్న ముడుపులు చెల్లించుకుందుకు దంపతులు, బాలలు, వృద్ధులు, ఆ బాలగోపాలం ఆ డిచ్చీచుట్టూ ప్రదక్షిణాలు చేసి, వారి కానుకలు డిచ్చీలో వేస్తూంటే... వినోదార్థం దేశాటన కోసం బయల్దేరిన వారికి కూడా తృణమో, ఫణమో డిచ్చీలో వెయ్యకుండా మరలిరా బుద్ధికాదు - స్వామికి పూజ కోసం కూడా కొద్దో, గొప్పో, సమర్పించి యథాశక్తిగా సేవించని భక్తులుండరు. అన్ని కాలాల్లోనూ, ప్రతి నిత్యం స్వామికి ఎప్పుడూ ఏదో ఒక ఉత్సవం వేడుకలు జరుగుతూనే వుంటాయ్. మైసూరు మహారాజా కట్టించిన ధర్మసత్రములు, ప్రభుత్వంవారి ధర్మ సత్రంలు ఎందరు భక్తులు వచ్చినా, ఏకాలంలోనైనా సరే సరిపోతూ వుంటాయి. (సశేషం)